ప్రజాశక్తి

ఆదివారం 3 ఆగస్టు 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



పారిశుధ్య పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్

ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనాలను పిల్లర్ల దశలోనే గుర్తించి తొలగించాలని కమిషనర్ వై.ఓ నందన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను ఆదేశించారు. పారిశుధ్య పనుల నిర్వహణలో భాగంగా స్థానిక 18 వ డివిజన్ హరనాథపురం ఎక్స్టెన్షన్ ఏరియా తదితర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు. అనుమతులు లేకుండా నిర్మిస్తున్న మూడు అపార్ట్మెంట్లను గుర్తించారు. భవన యజమానులను హెచ్చరించి నిర్మాణ పనులను కమిషనర్ ఆపి వేయించారు. స్థానిక కార్పొరేటర్ అశోక్ కుమార్, నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ అధికారులు, టిపిబిఓ లు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఐక్య 'పోరు'

కేరళ రాజ్యసభ సభ్యులు రహీమ్ పిలుపు - డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు రహీమ్

ప్రజాశక్తి-నెల్లూరు

సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువత ఐక్యంగా పోరు సాగించాలని డివైఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు, కేరళ రాజ్యసభ సభ్యులు ఎ.ఎ.రహీమ్ పిలుపునిచ్చారు. శనివారం డివైఎఫ్ఐ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో "డ్రగ్స్ వద్దు.. ఆరోగ్యం ముద్దు", "మాదకద్రవ్యాలను అరికడుదాం.. సమాజాన్ని కాపాడుదాం" అంటూ భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను వేదాయపాళెం పోలీసు స్టేషన్ సిఐ శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించగా అయ్యప్పగుడి సెంటర్ నుంచి వేదాయపాళెం సెంటర్ వరకు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆల్ ఇండియా డివైఎఫ్ఐ అధ్యక్షులు, కేరళ రాజ్యసభ సభ్యులు ఏ.ఏ రహీమ్ యువతనుద్ధేశించి మాట్లాడారు.డివైఎఫ్ఐ అనేది దేశంలోనే అతిపెద్ద యువజన సంఘమని, జాతిసమైక్యతకోసం, మతోన్మాదానికి ,టెర్రరిజీనికి, సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడే సత్తా కలిగిన సంఘం అన్నారు. దక్షణ భారత కమ్యూనిస్టు యోధుడైన పుచ్చలపల్లి సుందరయ్య జన్మించిన పోరాటాలకు పురిటిగడ్డ అయిన టువంటి ఈ ప్రాంతానికి వచ్చి మాట్లాడటం తనకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. అటువంటి నాయకుడి స్ఫూర్తితో సామాజిక రుగ్మతలు, దురలవాట్లకు వ్యతిరేకంగా డివైఎఫ్ఐ పోరాటం చేస్తుందన్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడైన మన్సూర్‌భాయ్ సంఘ విద్రోహ శక్తుల చేతుల్లో వీరమరణం పోందారన్నారు. డివైఎఫ్ఐ నాయకులైన గోను చలపతి, మేకల చెంచయ్యలు మాదకద్రవ్యాలకు బానిసలైనట ువంటి సంఘ విద్రోహ శక్తులచేతుల్లో బలైయ్యారన్నారు. ఈ అమరవీరుల స్ఫూర్తితో దురలవాట్లకు వ్యతిరేకంగా, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. అత్యంత ప్రమాధకరమైనటువంటి సింథటిక్ డ్రగ్స్ అని, వాటికి బానిసై యువత తమ బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. దేశంలో నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగా ఉందని, ఈ సమస్యను ఆసరాగా చేసుకొని డ్రగ్స్ మాఫియా యువతకు మాదకద్రవ్యాలు అలవాటు చేస్తుందన్నారు. ప్రభుత్వాలు స్పందించి నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించాలన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సదస్సులు నిర్వహించాల న్నారు. రాజకీయాలకు అతీతంగా అనేక స్వచ్ఛంద సంస్థలు, ప్రజాసంఘాలు,కలిసి ప్రభుత్వయం త్రాంగతోపాటు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరు సాగించాలని, అదే డివైఎఫ్ఐ నినాదం అన్నారు. వేదాయపాళెం పోలీసు స్టేషన్ సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో మద్యం, మత్తుకు అలవాటు పడుతున్న యువత సంఖ్య పెరిగిపోతుందన్నారు.అటువంటి సమయంలో ఒక యువజన సంఘం ముందుకు వచ్చి ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించడం అభినం దనీయమన్నారు. సమాజంలో ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు చేస్తున్నట్లు ఎవరు గుర్తించినా తక్షణమే పోలీసు శాఖకు సమాచారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమానికి రూరల్ డివైఎఫ్ఐ గైడ్ కట్టా సతీష్‌కుమార్ డివైఎఫ్ఐ సెక్రటిరియేట్ సభ్యులు రాజా అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న, జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ, అవెన్యూ పాఠశాల అధ్యాపకులు కృష్ణచైతన్య జిల్లా అధ్యక్షులు బి.పి.నరసింహ, రూరల్ కమిటీ కార్యదర్శి గోను చైతన్య, రూరల్ కమిటీ అధ్యక్షులు శశిదర్, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎం.మోహన్‌రావు, ఎల్ఎల్ఎఫ్ పాఠశాల పిఈటి ఉపాధ్యాయులు సుకుమార్, సిఐటియు అధ్యక్షులు కొండా ప్రసాద్,విద్యా ఫౌండేషన్ అధినేత శ్రీపతి రాము, విద్యార్థులు, మహిళలు, ప్రజా సంఘాలు, మేధావులు పాల్గొన్నారు.

భారీ ప్రదర్శన చేపట్టిన డివైఎఫ్ఐ నాయకులు

ధర్నా చేస్తున్న నాయకులు

విద్యారంగం నిర్వీర్యం : ఫ్యాప్టో

నెల్లూరు: ప్రభుత్వం ఉపాధ్యాయులపై బోధనేతర కార్యక్రమాల నిర్వహణ భారాన్ని మోపుతూ విద్యారంగాన్ని ఒక పథకం ప్రకారం నిర్వీర్యం చేస్తుందని ఫ్యాప్టో కో చైర్మన్ మాన ప్రసాద్ అన్నారు. శనివారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఫ్యాప్టో కో చైర్మన్ మాన ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను గాలికి వదిలేసిందన్నారు.బిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టెటి రమేష్, పరిశీలకులు పివి రమణ ఫ్యాప్టో జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ శేషులు, మరొక డిప్యూటీ జనరల్ సెక్రటరీ హజరత్ మాట్లాడారు. పివి రమణ, పిచ్చిబాబు నరసింహం, మురళీకృష్ణ, భాస్కర్ రెడ్డి,మణి సుబ్బు, చంద్రశేఖర్ శర్మ, దశరథ రాములు, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ 'అన్నదాత సుఖీభవ' : కలెక్టర్

ప్రజాశక్తి-కోవూరు

జిల్లాలోని రైతులందరికీ అన్నదాత సుఖీభవ కార్యక్రమం కింద సుమారుగా195866 రైతుల కు నేడు 131. 6 కోట్ల రూపాయలు నగదును నేరుగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ కింద వారి అకౌంట్లో జమ చేస్తున్నామని కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. శనివారం కోవూరు నియోజకవర్గంలోని పిడిబిట్ కన్వెన్షన్ హాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో పిఎం కిసాన్ కింద సుమారుగా 1,60,000 మందికి చెల్లించనుండగా అన్నదాత సుఖీభవ కింద అదనంగా మరో 30 వేల మందికి కలిపి సుమారుగా 1,98,000 మందికి చెల్లించినట్లు ఆయన తెలిపారు. అన్నదాత సుఖీభవ లో ఏదైనా కారణం చేత లబ్ది పొందని రైతులు ఉంటే వారు ఆగస్టు 3 నుండి నిర్వహించనున్న గ్రీవెన్స్ మాడ్యూల్ ద్వారా ఆన్లైన్ అప్లోడ్ చేసుకుని లబ్ది పొందవచ్చు అన్నారు. కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నేడు సుమారు 4685838 మంది లబ్దిదారులకు సుమారుగా 3174. కోట్ల రూపాయలు నేడు అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం కింద నేరుగా వారి అకౌంట్లో 7000 రూపాయలు జమ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమ వివరాలను తెలియజేశారు.అనంతరం పలువురు లబ్దిదారులకు నమూనా చెక్కును అందజేశారు. అదేవిధంగా సబ్సిడీ కింద రైతులకు రెండు డ్రోన్లను అందజేశారు. తెదేపా మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, పెన్నా డెల్టా చైర్మన్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కొల్లారెడ్డి సునీల్ రెడ్డి, ఏడేప సీనియర్ నాయకులు తిరుమూరు, అశోక్ రెడ్డి, ఇంత మల్లారెడ్డి ఉన్నారు.

చెక్కు విడుదల చేస్తున్న కలెక్టర్ ఆనంద్, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

కౌలు రైతులు ఐక్య పోరాటం చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు రూరల్: సమస్యలు పరిష్కారం కావాలంటే కౌలు రైతులందరూ ఐక్యంగా పోరాటం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నెల్లూరు రూరల్ మండల జనరల్ బాడీ సమావేశం నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టేపాలెం గ్రామంలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముత్యాల గురునాథం తుళ్లూరు గోపాల్ మాట్లాడారు. నెల్లూరు రూరల్ మండలంలోని గ్రామాలలో అనేకమంది కౌలు రైతు సాగుదారులు ఉన్నారన్నారు. వారందరికీ భూ యజమానితో సంబంధం లేకుండా సిసిఆర్ సి కార్డులు ఇప్పించేందుకు కృషి చేయాల న్నారు. నేడు రైతులకు యూరియా కొరత తీవ్రంగా ఉందని పరిష్కారం కోసం రైతులు కౌలు రైతులు ఐక్యమై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం 9 మందితో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా విడవలూరు వెంకటరమణయ్య, పేరత్తూరు నాగరాజు లను కమిటీ సభ్యులుగా యడవల్లి రమణయ్య, శ్రీపతి దయాకర్, అట్ల అనిల్, జడ వెంకటేశ్వర్లు, పాదర్తి అంజయ్య లను ఎన్నుకున్నారు. కార్యక్రమం లో కౌలు రైతు సంఘం సీనియర్ నాయకులు పొట్టే పాలెం చంద్రమౌళి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు, రైతు సంఘం నెల్లూరు మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్, నాయకులు ఎడవల్లి రమణయ్య, ముత్యాల నాగయ్య, పేరత్తూరు నాగరాజు, పాదర్తి మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

ఆయిల్ నిక్షేపాల కోసం సర్వే

ప్రజాశక్తి-కందుకూరు : భూగర్భ ఆయిల్ నిక్షేపాల కోసం కందుకూరు రెవెన్యూ డివిజన్ లోని వివిధ మండలాల్లో ఆయిల్ అండ్ నేచురల్ కంపెనీ (ఓయన్‌జిసి) సర్వేలు ప్రారంభించింది. ఉలవపాడు మండలంలోని భీమవరం, బద్దిపూడి తో పాటు లింగసముద్రం మండలంలోని ముత్యాలపాడు తదితర గ్రామాల్లోనూ కొండాపురం మండలం లోని కొన్ని గ్రామాలలో గత రోజులుగా ఓయన్‌జిసి సిబ్బంది బోర్లు వేస్తున్నారు. మరోవైపు కందుకూరు నియోజకవర్గంలోని వలేటివారి పాలెం, లింగసముద్రం మండలాల్లోని గ్రామాలలో ఇనుప ఖనిజం నిక్షేపాలను గుర్తించడానికి జెఎస్‌డబ్ల్యు అనే ప్రైవేటు సంస్థ డ్రిల్లింగ్‌పనులు నిర్వహిస్తోంది.

నానో ఎరువులతో ప్రయోజనం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : నానో ఎరువులు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని ఇఫ్కో జిల్లా మేనేజర్ వి.ఆర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. తోటపల్లిగూడూరు మండలం పేడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ (సొసైటీ) కార్యాలయం ఆ వరణలో శనివారం భారత ప్రధాని నరేంద్ర మోదీ, సిఎం నారా చంద్రబాబు అమలు చేస్తున్న పిఎం కిసాన్–అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించారు. జిల్లా సహకార శాఖా ధికారి, ఎ న్.డి.సీ.సీ.బి సీఈవో ఆదేశాల మేరకు ప్రధా ని, సిఎం ప్రసంగ ప్రత్యక్ష ప్రసారం రైతులకు ప్ర దర్శిం చడం జరిగింది. సొసైటీ సీఈఓ రమణమూర్తి అ ధ్యకతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇ ఫ్కో జిల్లా మేనేజర్ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. పేడూరు రైతు సేవా కేంద్ర విఎఎ జి. సుమంత్ ఉన్నారు.

పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండల కేంద్ర గ్రామమైన తోటపల్లిగూడూరులో శనివా రం స్పౌజ్ పింఛన్లను పంపిణీ చేశారు. టిడిపి మండల కార్యదర్శి మన్నెం జితేంద్ర గౌడ్, మాజీ ఎంపీటీసీ మ న్నెం మధు గౌడ్ లు లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చే శారు. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ కొత్త పింఛన్లను టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పాత దరఖాస్తులను సైతం పరిశీలించి కొత్త పింఛన్లను మంజూరు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు పంచాయితీలో మంజూ రైన స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు జితేంద్ర గౌడ్ తెలిపారు.గ్రామ సచివాలయం సిబ్బం ది పాల్గొని పింఛన్లు అందజేశారు.

పెన్షన్లు పంపిణీ చేస్తున్న జితేంద్రగౌడ్, తదితరులు

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలోని చేవూరు క్రాస్ రోడ్డు వద్దపై శుక్రవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. హైవేలో రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుడిని గుర్తించిన వారు ఎవరైనా గుడ్లూరు పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని గుడ్లూరు ఎస్ఐ వై వెంకట్రావు తెలిపారు.

పన్ను బకాయిదారులకు నోటీసులు

నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కి చెందిన షాపింగ్ కాంప్లెక్స్‌లకు కొనేళ్లుగా అద్దె చెల్లించని నిర్వాహకులపై కమిషనర్ నందన్ చర్యలు చేపట్టారు. నగరపాలక సంస్థకు చెందిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ (ప్రకాశం పంతులు బిల్డింగ్) లో గల షాప్ నెంబర్ 8, (బకాయిలు రూ 386109), షాప్ నెంబర్ 9 (రూ 249522), షాప్ నెంబర్ 13 (రూ 372442) నిర్వాహకులుగా ఉన్న వారు గత కొన్ని ఏళ్ళు గా నెల్లూరు నగరపాలక సంస్థకు బాడుగలు చెల్లించలేదని పలుమార్లు నోటీసులు జారీచేసినా స్పందించకపోవడంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సి.వి.ఎస్ కిరణ్ ఆధ్వర్యంలో సచి వాలయ సిబ్బందితో కలిసి 8, 9,13 నెంబర్లు గల షాపులను సీజ్ చేశారు.వార్డు సచివాల అడ్మిన్ కార్యదర్శులు దివ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులపై పెత్తనం తగదు

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికులు పనులు సక్రమంగా నిర్వహించడం వల్ల కందుకూరు మున్సిపాలిటీకి మంచి పేరు వచ్చిన సందర్భాలు అనేకంగా ఉన్నాయని, అటువంటి పారిశుధ్య కార్మికులపై మేస్త్రులు పెత్తనం చెలాయిస్తూ వారిని అవమానపరిచే విధంగా వారి పట్ల ప్రవర్తిస్తున్న తీరు సరికాదని ఎఐటియెుసి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కే మురళి కష్ణ ,వై ఆనందమోహన్ లు అన్నారు. కోటారెడ్డిభవన్‌లో ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రమణమ్మ అధ్యక్షతన శనివారం ఏఐటియుసి సమావేశం జరిగింది. ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని మాట్లాడారు. సచివాలయ శానిటరీ సెక్రటరీ లు ఉండగా పారిశుద్ధ కార్మికులకు మేస్త్రులుగా ఉన్న వ్యక్తులు పనులు ఎలా చెబుతారని ప్రశ్నించారు. మేస్త్రిలు సైతం పారిశుద్ధ కార్మికుల లెక్కలోనే జీతాలు తీసుకుంటున్నారని అలాంటప్పుడు మేస్త్రీలు పనులు చేయకుండా పారిశుధ్య కార్మికులపై పెత్తనం ఎలా చలా ఇస్తారని ప్రశ్నించారు.

ఉద్యమిస్తేనే మహిళలకు సాధికారత : ఐద్వా

ఘనంగా రూరల్ 4వ మహాసభ

ప్రజాశక్తి-నెల్లూరు

మహిళా సాధికారత ఎవరి దయా మీద ద్వారా రాదని, కేవలం మహిళలు సంఘటితమై ఉద్యమిస్తేనే వస్తుందని ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ బి అన్నారు. శనివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలోని స్వర్గీయ జక్కా పార్వతమ్మ ప్రాంగణంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రూరల్ 4 వ మహా సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బి మాట్లాడుతూ అనేక యుగాలు గా మహిళ హక్కులు నిరకరించబడుతున్నాయన్నారు. కుల,మత ,ప్రాంతల కు అతీతంగా మహిళలు సంఘటితం గా పోరాటం చేయాలన్నారు. మరో ముఖ్య అతిథి షేక్ రెహన బేగం మాట్లాడుతూ,సునీతా విలాయమ్స్ అంతరిక్షంలో విహరించిన కాలంలోనూ మహిళలలకు సమాన అవకాశాలు , సమాన హక్కులు , సమాన వేతనం దక్కడం లేదన్నారు. ఐద్వా లాంటి ప్రజాతంత్ర సంఘం ద్వారా మహిళ హక్కులు సాధనకు అవకాశం ఏర్పడుతుందన్నారు. అపోలో వైద్యురాలు శ్వేత రెడ్డి మాట్లాడుతూ మహిళా ఆరోగ్యం గా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా గా ఉంటుందన్నారు. విశ్రాంతి లెక్చరర్ భారతి ఈ సందర్భంగా మాట్లాడుతూ సమానత్వ భావన కుటుంబ లోనే ప్రారంభం కావాలన్నారు.ఈ మహాసభకు సీనియర్ నాయకురాలు అరిగెల రమమ్మ , ఎస్ వరలక్ష్మి , షేక్ షంషాద్ అధ్యక్ష వర్గం గా వ్యవహరించారు. ఈ మహాసభ ప్రారంభోత్సవానికి ముందుగా ఐద్వా జెండాను సీనియర్ ఐద్వా నాయకురాలు అరిగెల రమమ్మ ఆవిష్కరించారు. కార్యదర్శి నివేదికను షేక్ షాహీనా బేగం ప్రవేశపెట్టారు. మహాసభ ప్రారంభోత్సవానికి ముందుగా మహిళా ఉద్యమంలో పనిచేస్తూ ఇటీవల కాలంలో అమరులైన వారికి నివాళులర్పిస్తూ సంతాపతీర్మానాన్ని షేక్ రుబియా ప్రవేశపెట్టారు. అనంతరం ఐద్వా అధ్యక్షురాలు శివకుమారి, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.సుబ్బమ్మ, కత్తి పద్మలు ప్రసంగించారు.

మద్యం నియంత్రణ కు , డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం , పొదుపు మహిళల, స్కీమ్ వర్కర్స్ , మున్సిపల్ అసంఘటిత కార్మికుల హక్కుల సాధన కోసం తదితర సమస్యలపై పోరాటాలు చేయాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

మాట్లాడుతున్న నాయకులు

నూతన కమిటీ ఎన్నిక

ఈ మహాసభలో చివరగా నూతన కమిటీని ప్రకటించారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షురాలిగా అరిగెల రమమ్మ, అధ్యక్షురాలిగా షేక్ షంషాద్ ,కార్యదర్శి గా షేక్ షాహీన బేగం , కోశాధికారిగా ఎస్ వరలక్ష్మి, కార్యదర్శి వర్గంగా షేక్ రుబియా , మహాలక్ష్మమ్మ , జె అమల , కె గీత , సామ్రాజ్యమ్మ,ఎస్ జగదీశ్వరి, షేక్ జాకీరాలను ఎంపిక చేశారు. రూరల్ ఐద్వా కమిటీ 21 మంది తో కార్యావర్గాన్ని ఈ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలి

డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న

ప్రజాశక్తి-నెల్లూరు : కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచార సభల్లో చేసిన హామీల మేరకు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న డిమాండ్ చేశారు. శనివారం డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో 'నిరుద్యోగం.. యువతపై ప్రభావం' అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న హాజరై మాట్లాడారు. మాట్లాడుతూ నేటి సమాజంలో రోజు రోజుకు నిరుద్యోగం ఏ విధంగా పెరిగిపోతుందో అదే విధంగా డ్రగ్స్ వినియోగం పెరిగిపోతుందన్నారు. దీనికి కారణం చదువు పూర్తి చేసుకోని తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాలన్న ఎంతో ఆశతో ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూసి చూసి యువత అలసి పోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తియినప్పటికీ ప్రభుత్వ రంగ సంస్థలల్లో ఖాళీలలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వానికి చిత్త శుద్ది అనేది ఉంటే పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా ఖాళీగా ఉన్న భూములల్లో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో పి. సూర్యనారాయణ ,నగర నాయకులు తిరుపతి, జగదీష్, ఫయాజ్ ,రాజేష్ ,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న రామన్న

'యాక్సెస్' కుంభకోణంపై దశలవారీ పోరాటం

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని యాక్సెస్ బ్యాంకులో చోటు చేసుకున్న భారీ కుంభకోణం వ్యవహారంపై దశల వారీ పోరాటం నిర్వహించాలని, రాష్ట్ర ఎస్‌టి కమిషన్‌కు సైతం ఫిర్యాదు చేస్తాయాలని పలు పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, మహిళా సంఘాలు తీర్మానం చేశాయి. శనివారం నగరంలోని జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పలు పార్టీలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు సంయుక్తంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాయి. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.సి పెంచలయ్య అధ్యక్షత వహించారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు రామరాజు, ఏఆర్‌డి చైర్మన్ బషీర్, రజక సంఘం నాయకులు ఫద్మజ, డివిఎంసి సభ్యులు మురళీ, దాసరి పోలయ్య, మాజీ డివిఎంసి సభ్యులు కొప్పాల రఘ, తిరుపతి జిల్లా గిరిజన నాయకులు చందమామల కోటయ్య హాజరై మాట్లాడారు. నగరంలోని ఆర్‌టిసి సమీపంలో ఉన్న యాక్సిస్ బ్యాంకు అనుసంధానంగా ముత్తుకూరు బ్యాంకులో ఈ వ్యవహారం చోటు చేసుకుందన్నారు. యాక్సిస్ బ్యాంకు కుంభకోణం పై దశల వారీ పోరాటం చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించారు. యానాదుల సంక్షేమ సంఘం జిల్లా చైర్మన్ రాపూరు కష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మాకాని రవీంద్ర బాబు, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, కల్లూరు వరలక్ష్మి, తిరివీది సతీష్ చంద్ర, కోవూరు కష్ణయ్య, చలంచర్ల కలుగోలమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

విద్యుత్ అదనపు లోడు క్రమబద్ధీకరణకు రాయితీ

ప్రజాశక్తి-నెల్లూరు : గృహ విద్యుత్ వినియోగదారులు వాడుకుంటున్న విద్యుత్తు అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఎపి విద్యుత్తు నియంత్రణ మండలి 50 శాతం రాయితీ ఇచ్చిందని, డిసెంబరు 31లోగా చెల్లించిన వారికి రాయితీ అమలు అవుతుందని విద్యుత్తు శాఖ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ పేర్కొన్నారు. ఈ అవకాశం ఆగష్టు 1వ తేదినుంచి అమలులోకి వస్తుందన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణం లోని 11 కె.వి ఎల్ఐసి ఫీడర్‌లో లైన్ వర్క్ ఉన్నందువలన ఆదివారం ఉదయం 6:30 నుండి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని కందుకూరు అసిస్టెంట్ ఇంజనీర్ టివి నరసింహం తెలిపారు. ఆఫీడర్ పరిధిలోని కాలనీవాసులు గమనించి సహకరించాలని కోరారు.

'టిఆర్ఆర్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 ఏళ్ల అయిన సందర్భంగా కళాశాల విద్యాశాఖ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆ చట్టం మీద అవగాహన కల్పించడం కోసం వివిధ పోటీలు నిర్వహిస్తుంది. ప్రకాశం జిల్లా స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, డిబేట్ ,వక్తృత్వ పోటీలు ఒంగోలులోని దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కి చెందిన మూడవ సంవత్సరం బీకాం విద్యార్థిని ఎస్.కె.సైదాబీ వ్యాసరచనలో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది.కళాశాల విద్యార్థుల ఆర్.మహేష్ , కే . శివకుమార్, ఎస్ కె. సైదాబీలతో కూడిన క్విజ్ జట్టు జిల్లాస్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో నిలిచిన సైదాబీ, ఆరో తారీఖున గుంటూరులో జోనల్ స్థాయిలో జరిగే పోటీల్లో ప్రకాశం జిల్లా తరఫున పాల్గొంటుంది.ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్, అధ్యాపక బందం అభినందించారు.

అక్రమ అరెస్టుపై సిపిఎం ఖండన

ప్రజాశక్తి-నెల్లూరు : రైతు సంఘం నాయకుడు కాకు వెంకటయ్యను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు తెలిపారు ఈ మేరకు శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. వరికుంటపాడు పంచాయతీ జంగంరెడ్డి పల్లెలో అభ్రకం గనులు తవ్వకాన్ని ఆ గ్రామం మొత్తం అంగీకరించడం లేదన్నారు. అయినా అధికారులు మైన్ కు పర్మిషన్ పొందాడని యాజమాన్యం ను బలపరుస్తుంటే జిల్లా రైతుసంఘం నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ ఆ గ్రామాన్ని సందర్శించి స్థానిక ప్రజల న్యాయ మైన పోరాటానికి మద్దతు ఇచ్చారన్నారు. ఈ నేపథ్యంలో శనివారం రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కాకు వెంకటయ్య పొలం లో పని చేసుకుంటుంటే ఉదయగిరి ఎస్ఐ తమ సిబ్బందితో వెళ్లి వెంకటయ్యను పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి గంటల తరబడి కూర్చొబెట్టడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే చర్యలు విడనాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకటయ్య అక్రమ అరెస్టను ఖండిస్తున్నామన్నారు.

పలుచోట్ల తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు : అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని వెంకటేశ్వరపురం సెక్టర్ పరిధిలోని వెంకటేశ్వరపురం -1 జనార్దన్ రెడ్డి కాలనీ అంగన్వాడి సెంటర్ నందు శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రత్నమ్మ మాట్లాడారు. అంగన్వాడీ టీచర్లు మాధవి, రాధా, అరుణకుమారి,మల్లెమ్మ, ఫాతిమా, స్పందన, శైలజ,విజయశాంతి, ఆశ ఏఎన్ఎం లు ఆశ వర్కర్స్ మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలోని పొట్లూరు పంచాయతీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఉలవపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ మాధవి లత ఆదేశాల మేరకు ఈ వారోత్సవాలను జరిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కామేశ్వరి మాట్లాడారు. తల్లి పాలను పుట్టిన గంటలో బిడ్డకు తాపడం వల్ల వ్యాధి నిరోధక శక్తిని పెరుగుతుందన్నారు. గుడ్లూరు మండలంలోని గుండ్ల పాలెం .పంచాయతీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. సూపర్వైజర్ నాగలక్ష్మి.తల్లిపాల విశిష్టతను వివరించారు.

గుడ్లూరు రూరల్లో..

5న స్పాట్ అడ్మిషన్లు

కందుకూరు : కందుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరంలో మిగిలిన ఎలక్ట్రికల్, సివిల్ డిప్లమా సీట్లకు గాను స్పాట్ అడ్మిషన్లు ఈనెల 5న ఉదయం 10 గంటలకు జరుగుతాయని ప్రిన్సిపాల్ షేక్ రియాజుద్దీన్ తెలిపారు. వివరాలకు 9505504201,. 9985 152442, 9866174419 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

అన్నదాత సుఖీభవ నిధులు జమ

ప్రజాశక్తి-కందుకూరు : రైతుల సంక్షేమ కూటమి ప్రభుత్వం యొక్క మొదటి ప్రాధాన్యత అని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.కందుకూరు మండలం పలుకూరు గ్రామంలో శనివారం అన్నదాత సుఖీభవ మొదటి విడత నిధులు విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు కందుకూరు నియోజకవర్గంలో 31,800 రైతులకు 22.30 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు శేషారెడ్డి, అబ్దుల్ రెహమాన్ కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బస్సారెడ్డి కష్ణారెడ్డి, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల మాల్యాద్రి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పలుకూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు బొద్దులూరి కొండలరావు, నార్నే రోశయ్య ఉన్నారు.

చెక్కు విడుల చేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

పరామర్శ.. అవగాహన..!

వీక్షణం

ప్రజాశక్తి-నెల్లూరు : వైసిపి నేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నెల్లూరు పర్యటన ఆంక్షల మధ్య కొనసాగింది. జైలులో ఉన్న మాజీ మంత్రి కాకాణిని జగన్ పరామర్శించారు. అనంతరం ఎంఎల్ఎ ప్రసన్నకుమార్‌రెడ్డిని తన ఇంట్లో పరామర్శించారు. జగన్ పర్యటనలో కార్యకర్తల హడావుడి కారణంగా ఓ హెడ్‌కానిస్టేబుల్ చేయి విరిగింది.ఈ ఘటనపై పోలీసులు మొత్తం మూడు కేసులు నమోదు చేశారు. నగరంలో మాదకద్రవ్యాల విక్రయాలను కట్టడి చేయాలని, మాదకద్రవ్యాలు వినియోగం వల్ల యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటుందంటూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూరల్ ప్రాంతంలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. కేరళ రాజ్యసభ సభ్యులు, ఆల్‌ఇండియా డివైఎఫ్ఐ నాయకులు ఏ.ఏ.రహీమ్ హాజరయ్యారు. నిరుద్యోగం.. యువతపై ప్రభావం అన్న అంశంపై జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నగర కమిటీ సదస్సు నిర్వహించింది.ఈ సదస్సుకు డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న హాజరయ్యారు. రూరల్ ఐద్వా 4వ మహాసభ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు.

మాట్లాడుతున్న దామ అంకయ్య

సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు నగరం: 28వ సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, సిపిఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య కోరారు. స్థానిక సంతపేటలోని సిపిఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, ఆయన మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు, ఒంగోలు నగరంలో రాష్ట్ర మహాసభలు జరుగనున్నట్లు తెలిపారు. ఈనెల 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా సదస్సు స్థానిక టౌన్ హాల్ రీడింగ్ రూములో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోనేరు రంగారావు భూకమిటీ సిఫారసులు, భూ సమస్యలు, ఇళ్ల స్థలాలు తదితర అంశాలపై సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో పంజాబ్ రాష్ట్రం, చండీఘర్‌లో తమ పార్టీ జాతీయ మహాసభలు జరుగనున్నట్లు తెలిపారు. జిల్లా సదస్సుకు సభా అధ్యక్షులుగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాడి లీలామోహన్, సభాధ్యక్షులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ముఖ్య వక్తలుగా మాజీ శాసనమండలి సభ్యులు జల్లి విల్సన్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్. కోటేశ్వరరావు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఆర్.వెంకట్రావు, తదితరులు పాల్గొంటారని తెలిపారు.

ఆధార్ కార్డు ఆవశ్యకతను తెలుసుకోవాలి

ప్రజాశక్తి-కావలి: ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కమిటీ సభ్యులు ఇనకల సాయి ప్రసాద్ శనివారం ముసునూరు చెరువు కట్ట దగ్గర నివసిస్తున్న పేద గిరిజనులకు ఆధార్ కార్డు ప్రాముఖ్యతను వివరించారు..శాశ్వత చిరునామా, బ్యాంకు అకౌంట్ ఓపెనింగ్, అత్యవసర వైద్యం పొందే విషయంలో, చిరునామా ధ్రువీకరణ చాలా అవసరమన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రవేశ పట్టే అ న్ని పథకాలకు చిరునామాతో కూడిన ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ఆధార్ ను పొంది ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు తీసుకొని తమ పిల్లలను బాగా చదివించ కొని ప్రయోజకులుగా తయారు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సి.హెచ్.అశోక్, స్థానిక గిరిజనులు పాల్గొన్నారు.

బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: కేంద్ర ప్రభుత్వం వివిధ బ్యాంకుల ద్వారా అమలు చేస్తున్న బీమా పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్.బి.ఐ జనరల్ మేనేజర్ ఆర్యే మహన్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణ పరిధిలోని ఎస్‌బిఐ కళ్యాణ మండపంలో మెప్మా ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో వివిధ బ్యాంకులలో వివిధ బీమా పథకాలను అమల్లోకి తీసుకొచ్చామన్నారు. ఇందులో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం ద్వారా ప్రతి సంవత్సరం ఖాతాదారుడు 430 రూపాయలు చెల్లిస్తే రెండు లక్షల వరకు బీమా వర్తిస్తుందని తెలిపారు. ఎందుకు 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు ప్రతి ఖాతాదారుడు అర్హుడేనని పేర్కొన్నారు. ఈ బీమా పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ మని శేఖర్ రెడ్డి, రాజు చాట్ల సీనియర్ మేనేజర్ కెనరా బ్యాంక్ బుచ్చి, మెప్మా బలి అంకయ్య, నర్సుల తదితరులు పాల్గొన్నారు.

అధికారి వేధింపులు..

ప్రజాశక్తి-కోవూరు: గ్రామ స్థాయిలోనే అధికారుల తీరుతో సాధారణ రైతులు ఎన్నో సమస్యలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఉప్ప గురవయ్య అనే చిన్న రైతు, తనకున్న ఒక ఎకరా పొలం సంబంధమైన సర్వే విషయంలో ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కక్ష సాధింపు విధానానికి పాల్పడుతున్నాడని సిపిఎం నాయకులు ఆరోపించారు.

ఆక్రమ భూమిని సర్వేచేసేందుకు శనివారం ఇరిగేషన్ అధికారులు భూమి లోకి వచ్చారు .విషయం తెలుసుకొన్న గ్రామస్తులు, నాయకులు పోతిరెడ్డిపాలెం తిప్పవద్ద ఉన్న ప్రాంతంలోని సర్వే నంబర్ 90 లో మొత్తం భూమిని సర్వే చేయాల్సింది పోయి . కేవలం గురవయ్య పొలం వద్ద మాత్రమే సర్వే జరగాలంటూ ఇరిగేషన్ ఎఇ రెవెన్యూ అధికారులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. దీంతో గురవయ్య తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులకు చెప్పడంతో సిపిఎం నాయకులు అక్కడికి చేరుకున్నారు. ఇది గమనించిన గ్రామంలోని ఇతర రైతులు, వ్యవసాయ కూలీ రైతు సంఘం నాయకులు సంఘటితమై అధికారులు వద్దకు వెళ్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. సందర్భంలో రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ, ఒక రైతుని మాత్రమే లక్ష్యంగా చేసుకుని ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు.కార్యక్రమంలో గండవరపు శేషయ్య, బుజ్జయ్య, పెద్దబ్బయ్య, మోహన్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

మెట్ట ప్రాంతాలను అభివృద్ధి చేయండి

ప్రజాశక్తి-వింజమూరు: నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి ఆధ్వర్యంలో వింజమూరు లోని ఎస్బిఐ కళ్యాణమండపంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం అనధికార లేఅవుట్లు, ప్లాట్లు క్రమబద్ధీకరణ పథకం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులకు స్థానిక నాయకులు, శాసనసభ్యులు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన జీవో ప్రకారం లే అవుట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మంచి సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. మెట్టమొదటిసారిగా ఉదయగిరిలో అవగాహన సదస్సు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు.జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ లో చేరిన జాబితాను గుర్తించి, నిషేధిత భూముల రిజిస్టర్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు..వివిధమైన భవన నిర్మాణ అనుమతులు ఇవ్వడం నిలిపివేస్తున్నారు.కార్యక్రమంలో ఆర్డీఓ వంశీకృష్ణ, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి,జనసేన కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు ఎంపీపీ ఇనగనూరి మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు దామ మహేష్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, లేఅవుట్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల్లో తనిఖీ

ప్రజాశక్తి - ఉదయగిరి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాసరపల్లి పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి టి వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి ప్రార్థన సమయానికి పాఠశాల చేరుకుని ప్రార్థనలో పాల్గొని విద్యార్థులకు నీతి సూత్రాలు బోధించారు.

విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు వారి వారి తరగతి స్థాయికి తగ్గట్టుగా ఉన్నవని తెలియజేశారు. సకాలంలో సిలబస్ పూర్తి చేస్తూ ఎఫ్ఏ1 పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు. విద్యార్థులకు తమ సొంత బిడ్డలుగా భావించి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలన్నారు విద్యార్థి మిత్ర కిట్లకు సంబంధించిన బయోమెట్రిక్ అథెంటికేషన్ త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదర్ బాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలుచోట్ల అన్నదాత సుఖీభవ



ఆత్మకూరులో



కావలిలో

వింజమూరులో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ఆత్మకూరు నియోజకవర్గ స్థాయి అన్నదాత సుఖీభవ –కిసాన్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ. శైలజా కుమారి ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలో 34,223 మంది రైతు కుటుంబాలకు రూ.23,20,57000 లు వారి వారి ఖాతాలలో జమ కాబోతుందని తెలిపారు. ఇంకా ఎవరైనా అర్హులైన రైతులు జమకాని యడల సంబంధిత అధికారు లను సంప్రదించి గ్రీవెన్స్ ద్వారా అప్లై చేసుకోవాలి ఒదిగా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు రైతు శ్రేయస్సు దృష్ట్యా అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకాన్ని ప్రారంభించినదని సొంత భూమి కలిగి ఆధార్/ఎన్‌పిసిపి లింక్ కలిగిన ప్రతి రైతు ఖాతాల ఈరోజు రూ.7వేలు జమ కాబోతుందని తెలిపారు. పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి. నియోజకవర్గ మెగా చెక్కును ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు కేతా వేణుగోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి రూరల్ అధ్యక్షుడు సుంకర పెంచలయ్య చౌదరి , మెట్టుకూరు కృష్ణారెడ్డి , ం అబ్బూరు రమేష్ నాయుడు , బాణా శ్రీనివాసరెడ్డి , షేక్ సిరాజ్ ఆత్మకూరు వార్డ్ కౌన్సిలర్లు సురా భాస్కర్ రెడ్డి , కొప్పోలు రమాదేవి , మహబూబ్ బాషా., సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి.: ప్రతి రైతు కుటుంబానికీ భరోసా కలిగించేలా పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అన్నారు. శనివారం కావలి పట్టణంలో “కలయిక” కల్యాణమండపం లో “అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్” కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. కావలి నియోజకవర్గానికి రూ.12,03,55,000 రూపాయలు మంజూరు కావడంతో,మెగా చెక్కును అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అర్హులైన ప్రతి రైతూ అకౌంట్ లోకి డబ్బులు జమచేయడం జరుగుతుందని తెలిపారు. కావలి చరిత్ర లో ఎన్నడు లేని విధంగా రైతులకు రెండో కారు పంటకు నీరు ఇవ్వడం జరిగిందన్నారు.కూటమిప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రకతి పులకిం చిపోయి సకాలంలో వర్షాలు కురుస్తున్నాయి అన్నారు. జిల్లా లో సోమశిల, కండలేరు డ్యామ్ లు రావడానికి కారణం టీడీపీ ప్రభుత్వమన్నారు. కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, మంత్రులు కలిసి రైతుల సమస్యలను పరిశీలించి పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, తహశీల్దార్ పి. శ్రావణ్ కుమార్, రైతులు, రైతు నాయకులు, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి–మర్రిపాడు: రైతుల ఖాతాలలో పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం విడుదల చేశారని వ్యవసాయాధికారి ఎన్. కవిత తెలిపారు. ప్రతి రైతు కుటుం బానికీ రూ. 7వేలు చొప్పున మండలంలో అన్నదాత సుఖీభవ కి 6291 మంది రైతులకు రూ. 5వేలు చొప్పున మొత్తము రూ. 3.15 కోట్లు, పిఎం కిసాన్ కి సంబంధించి 5748 రైతులకు రూ.2వేలు చొప్పున రూ. 1.34 కోట్లు రైతుల ఖాతాలలో జమ అయ్యాయన్నారు. రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న ఆయా సచివాలయం పరిధిలోని గ్రామ సహాయకులను లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలన్నారు.

ప్రజాశక్తి - ఉదయగిరి : అన్నదాత సుఖీభవ రైతన్నలు ఓ వరంగా భావించి హర్షం వ్యక్తం చేస్తున్నారని మాజీ జెడ్పి చైర్మన్ పి. చెంచల బాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పెట్టుబడి సహాయంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తున్నామని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం ఇంజమూర్లోని ఐదవ సచివాలయం ప్రాంగణంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,జాయింట్ కలెక్టర్ కే కార్తీక్, ఆర్‌డిఒ వంశీకృష్ణ, తహశీల్దార్ హమీద్ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి , నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

నాగ సముద్రంలో గ్రామ సభ

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని నాగసముద్రం పంచాయతీలో సర్పంచ్ డి, శ్రీనివాసులు అధ్యక్షతన స్వామిత్వ గ్రామసభ శనివారం నిర్వహించారు. ఈ గ్రామ సభ ముఖ్య ఉద్దేశం గ్రామ కంఠం పరిధిలోని అన్ని రకాలైన ఆస్తులకు సర్వే నిర్వహించి యాజమాన్య హక్కును నిర్ధారించి ప్రాపర్టీ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రజాశక్తి - ఉదయగిరి : మండల పరిధిలోని తిరుమలాపురం సచివాలయంలో సర్పంచ్ కొల్లిబోయిన కృష్ణ అధ్యక్షతన శనివారం స్వామిత్వ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ కంఠ పరిధిలోని అన్ని రకాలైన ఆస్తులకు సర్వే చేసి, యాజమాన్య హక్కును నిర్ధారించి ప్రాపర్టీ కార్డు జారీ చేయడం జరుగుతుందన్నారు.

DOCUMENT LOST

I, ANANTANATH GVS, S/o. GOWRAVAJHALA SEETANATH,, Residing at D.No.20/682, Konetimitta, Mulapeta, Nellore-524003, AP. I have lost my Link document bearing No. 1057/1991 (for Doc No. 5069/2025, SRO, Nellore), While I was travelling from my house to Xerox shop taking Xerox copies at Sivalayam, Mulapeta, Nellore on 02/07/2025. If anyone found please inform at the above address.

In the Court of the Principal Junior Civil Judge : Nellore.

O.S.No. 31 / 2024

Gummadi Venkata Ramanamma - Plaintiff

Vs

1. Nagalla Madhu
and 9 others - Defendants

Notice

To,
D6. Chevuru Veeraiah, S/o not known,
D7. Chevuru Satish, S/o **Chevuru Veeraiah**
D8. Chevuru Giri, S/o **Chevuru Veeraiah**
D9. Chevuru Kalyani, D/o **Chevuru Veeraiah**
D6, D7, D8 & D9 are resident of D.No. 27-4-1287, Chaitanya Apartments Line, Near HP Godown, Balaji Nagar, Nellore-2, SPSR Nellore District.

పై నెంబరున వాది దావా షెడ్యూలు ఆస్థిని భాగపంపకములు జరిపించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే20-08-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, B.A., B.L.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore.

I.A.No. 588 / 2024

O.S.No. 31 / 2024

Gummadi Venkata Ramanamma - Petitioner / Plaintiff

Vs

1. Nagalla Madhu
and 9 others - Respondents / Defendants
11. Keerthi Sudhakar Rao,
and 5 others - Respondents / Proposed Defendants No.11 to 16

Notice

To,
R6. Chevuru Veeraiah, S/o not known,
R7. Chevuru Satish, S/o **Chevuru Veeraiah**
R8. Chevuru Giri, S/o **Chevuru Veeraiah**
R9. Chevuru Kalyani, D/o **Chevuru Veeraiah**
R6, R7, R8 & R9 are resident of D.No. 27-4-1287, Chaitanya Apartments Line, Near HP Godown, Balaji Nagar, Nellore-2, SPSR Nellore District.
R11. Keerthi Sudhakar Rao,
S/o Ramaiah, resident of D.No.2-2-18/15/17, Plot No.401, Block -A, Pragathi Apartment, Durgabai Deshmuk Colony, Bag Ambarpet, Hyderabad, Telangana.
R13. Keerthi Kishore, S/o **Siva Sankara Rao,**
R14. Keerthi Anil, S/o **Siva Sankara Rao,** R13 & R14 are resident of D.No. 3/604, Arunachalam Street, Narayana E Techno School, Stonehousepeta, Nellore City, SPSR Nellore District.
R16. The Managing Director, TATA Capital Finance Services Limited, 11th Floor, Tower-A, Peninsula Business Park, Ganpatrao Kadam Marg, Lowe Parel, Mumbai-400013.

పై నెంబరున పిటిషనరు / వాది O.S.No. 31 / 2024 అను దావాలో మిమ్మల్ని ప్రపోస్డ్ పార్టీలుగా (11, 12, 13, 14, 15, 16 ప్రతివాదులు)గా చేర్చమని కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే20-08-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, B.A., B.L.,
పిటిషనరు / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

సవాళ్లను అధిగమిస్తేనే ఉన్నత శిఖరాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ లక్ష్య సాధన వైపు దృఢ సంకల్పంతో పయనిస్తే తప్పకుండా విజయాలు వరిస్తాయని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విద్యార్థులకు ఉద్బోధించారు. ఆత్మకూరు ఆంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజులు పాటు విజయవంతంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా శనివారంతో ముగిసింది. ఉద్యోగాలు పొందిన వారికి అపాయింట్మెంట్ లెటర్లను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గంలో రేపటి తరానికి ఒక మార్గం చూపడం కోసం చేసిన ఒక ప్రయత్నమే మెగా జాబ్ మేళా అని చెప్పారు. రాష్ట్ర, జాతీయ స్థాయికి చెందిన సుమారు 100 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని 1200 మంది యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తూ నియామక పత్రాలు అందజేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కంపెనీల ప్రతినిధులతో తాను ప్రత్యేకంగా మాట్లాడనని, ఈ ప్రాంత పరిస్థితులను వారికి వివరించి తమ ప్రాంత విద్యార్థులకు మెరుగైన ఉద్యోగాలు అందించాలని కోరినట్లు మంత్రి ఆనం చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్ రెడ్డి సంపూర్ణ సహాయ సహకారాలతోనే ఈ జాబ్ మేళా ఇంత గొప్పగా విజయవంతమైందని చెప్పారు. రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన మేరకు రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళా ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మంత్రి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెట్ట ప్రాంత యువతీ యువకులు తమకు వచ్చిన ఉద్యోగాలను సద్వినియోగం చేసుకోవాలని, తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.

సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

ఉద్యోగాల్లో చేరితేనే ఈ జాబ్ మేళాకు సార్థకత

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్ రెడ్డి

ఆత్మకూరు పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించడం ఒక చారిత్రాత్మక కార్యక్రమంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్ రెడ్డి అన్నారు. ఒక జాబ్ మేళాలో 100 కంపెనీలు పాల్గొనడం, 1200 మంది అభ్యర్థులు ఉద్యోగాలు పొందడం సాధారణ విషయం కాదన్నారు. గత 20 రోజులుగా ఇదే విషయమై అహర్నిశలు శ్రమించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కృషి ఫలితమే ఇంత గొప్పగా జాబ్ మేళా జరిగిందన్నారు. మెగా జాబ్ మేళా కార్యక్రమానికి ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, బద్వేల్, నెల్లూరు, కడప జిల్లాల సరిహద్దు ప్రాంతాల నుంచి విచ్చేసిన యువతీ యువకులకు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు చేసిన ఏర్పాట్ల పట్ల ప్రతి ఒక్కరూ సంతృప్తి వ్యక్తం చేశారు. అభ్యర్థుల రవాణా సౌకర్యాల కోసం 10 బస్సులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ప్రాంతాల నుంచి విద్యార్థులను తీసుకొచ్చి తిరిగి మళ్ళీ వారి ప్రాంతాలకు చేర్చారు. జాబ్ మేళా విజయవంతం కషిచేసిన అధికారులు, కంపెనీల ప్రతినిధులను సత్కరించి మెమెంటోలను అందజేశారు.కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఓ పావని, కమిషనర్ గంగా ప్రసాద్, కంపెనీల కోఆర్డినేటర్ కన్నన్, కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులు, పలువురు మండల స్థాయి అధికారులు, సచివాలయాల సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆనేమడుగు భూసేకరణ అవార్డు ఎంక్వైరీ నోటీసులు ఆపేయాలి

ప్రజాశక్తి-కావలి: ఆనేమడుగు భూసేకరణకు సంబంధించిన అవార్డు ఎంక్వైరీ నోటీసులు ఆపేయాలని ఎపి వ్యకాస. ఆధ్వర్యంలో నాయకులు డిమాండ్ చేశారు. కావలి మండలం, ఆనిమడుగు గ్రామంలో వ్యకాస నాయకులు శనివారం పర్యటించారు. ఈసందర్భంగా వ్యకాస. జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ ఈ గ్రామంలో ప్రభుత్వం బిపిసిఎల్ కంపెనీకి భూములు కట్టబెట్టడానికి బలవంతంగా 850 ఎకరాలుభూసేకరణ చేయాలని పూనుకుందన్నారు. ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులతో కలిసి మాట్లాడామన్నారు. గత రెండు రోజుల నుండి ప్రభుత్వం భూసేకరణ అధికారులు గుట్టు చప్పుడు కాకుండా రైతులకు అవార్డు ఎంక్వయిరీ నోటీసులు ఇస్తున్నారన్నారు. దీనికి సంబంధించి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు భూములు కోల్పోతున్న రైతులతో మాట్లాడామన్నారు. కూటమి ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు లాభాలు చేకూర్చడానికి సస్యశ్యామలమైన పంట పొలాలను ధారాదత్తం చేయడానికి పూనుకుందన్నారు. సంవత్సరానికి మూడు పంటలు పండుతూ పాడిపంటలతో అలరారుతున్న ఆనిమడుగు పంచాయతీలో మజర గ్రామాలైన మొండిదిన్నపాలెం, ,కట్ట కింద పాలెం ,బైనీడి పాలెం గ్రామాల్లో 850 ఎకరాలు మూడు పంటల భూములు పండే భూములు తీసుకొని రైతులను గ్రామాలను సర్వ నాశనం చేయడానికి పూనుకుందన్నారు. ఈనెల 5తేదీన బోస్ కావలి భూసేకరణ అధికారి కార్యాలయం వద్దకు భూములు కోల్పోతున్న రైతులందరూ వచ్చి నిరసన తెలియజేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ వెంకమరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి, మండల కార్యదర్శి మారుపూడి రాధాకృష్ణయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యకాస జిల్లా కార్యదర్శి

డొక్కా సీతమ్మ భోజనం పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనాన్ని మండల విద్యాశాఖ అధికారులు తోట శ్రీనివాసులు, టి వెంకటేశ్వర్లు మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ దళితవాడ పాఠశాలను వారు సందర్శిం చారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు విద్యార్థుల అభ్యసన పఠన పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు వారి తరగతి స్థాయికి తగ్గట్టుగా ఉన్నవని ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు నాగమణి ని అభినందించారు. భోజనం రుచి శుచి కరంగా తయారు చేసే విధంగా చూడాలని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు నగరం: ఈనెల 17,18,19 తేదీన జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య కోరారు. స్థానిక సంతపేటలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా మహాసభలు స్థానిక షాదీ మంజిల్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రైతు సంఘం జాతీయ కార్యదర్శి రావుల వెంకయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, ఈశ్వరయ్య, హరినాథ్ రెడ్డిలు పాల్గొంటారని తెలిపారు.

అక్రమ అరెస్టు సరికాదు

ప్రజాశక్తి-ఉదయగిరి: ఏపీ జిల్లా రైతు సంఘ నాయకులు కాకు వెంకటయ్యను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం బెదిరించడం సరికాదని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరికుంటపాడు మండలం జంగంరెడ్డి పల్లెలో ఏర్పాటు చేయబోతున్న మైనింగ్ను గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఏపీ రైతు సంఘం నాయకులను బెదిరించి పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టడం సరికాదని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శిగా తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన బెదిరించిన ఉద్యమం మరింత ఉధతం అవుతుంది తప్ప ఆగే పరిస్థితి లేదని హెచ్చరించారు.

సబ్‌జైల్లో న్యాయవిజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి

చెడు అలవాట్లకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి ప్రవర్తన తో నడచుకొని సమాజంలో గౌరవం గా జీవించాలని కావలి సబ్ జైలు లోని ఖైదీలకు కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ లీగల్ ఎయిడ్ మెంబరు ఐ. సాయి ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం అందించే, ఉపాధి అవకాశాలు వినియోగించు కొని జైలు నుంచి బయటకు వెళ్లి న తర్వాత సమాజం లో గౌరవంగా జీవించాలని చెప్పారు. కార్య క్రమంలో పిఎల్ సి. హెచ్ అశోక్, జైలు సూపరిం టెండెంట్ చిన సుబ్బయ్య, జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామోత్సవం

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరులోని ఎర్రబల్లి పాలెంలో గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శనివారం గ్రామోత్సవానికి బయల్దేరారు. గ్రామోత్సవంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

తల్లిపాలు శ్రేష్టం

ప్రజాశక్తి-ఉదయగిరి: తల్లిపాలు బిడ్డకు అమతంతో సమానమని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు వినీత తెలిపారు. ఈ సందర్భంగా రెండవ రోజు శనివారం మండల పరిధిలోని కష్ణంపల్లి సచివాలయంలో కష్ణంపల్లి, కోటాయపల్లి, ఆర్లపడియ, పప్పుల వారి పల్లి, ఉప్పరపల్లి అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

ప్రజాశక్తి-బిట్రగుంట

పుట్టిన బిడ్డకు తల్లి తప్పనిసరిగా ఆరు నెలలు తల్లిపాలను ఇవ్వాలని కావలి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ,వి, హైమావతి పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బోగోలుపంచాయతీ అరుంధతి వాడలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని కావలి సెక్టార్ ఐ సి టి ఎస్ సూపర్వైజర్ వి హైమావతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.కార్యక్రమంలో ఏ, ఎన్.ఎం, ప్రసన్న, అంగన్వాడీ కార్యకర్తలు ఏ పెంచలమ్మ , ఆయ పద్మ ,గర్భిణులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న దృశ్యం

ఎంఎల్‌సి బీద రవిచంద్రకు సన్మానం.

ప్రజాశక్తి-బిట్రగుంట

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ,ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ కు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ శాఖ చైర్మన్ గ నియమించిన సందర్భంగా ఆయనను జే ,వి, ఎస్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ మద్దిబోయన శేషాద్రి యాదవ్ నెల్లూరులోని రవి చంద్ర యాదవ్ గృహానికి వెళ్లి ఆయన ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శేషాద్రి యాదవ్ మాట్లాడుతూ రవిచంద్ర యాదవ్ కు ఇంకా ఉన్నతమైన పదవులు రావాలని కోరారు. కార్యక్రమంలో కావలి టిడిపి నాయకులు దండిపోయిన శ్రీనివాసరావు యాదవ్, గూడూరు మాజీ సర్పంచ్ వెంకట రత్నం యాదవ్, బిట్రగుంట టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ అందించాలి.

ప్రజాశక్తి బిట్రగుంట

ప్రభుత్వం వారి కొన్ని సంవత్సరం అయినా ఇంతవరకు నూతన పెన్షన్లు ఎవరికి అందించలేదని బోర్డు మండలం వైసిపి కన్వీనర్ మద్దిపోయిన వీర రఘు పేర్కొన్నారు. బోగోలు మండల వైఎస్సార్సీపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 జూన్‌లో నూతన పెన్షన్లు వితంతు, వికలాంగుల, వృద్ధాప్య పెన్షన్లు అప్పటి ప్రభుత్వం మంజూరు చేసింది అని, అప్పటినుండి నూతన పెన్షన్లు లేవుఅని తెలిపారు. అర్హులైన వారందరికి అర్హులైన నిరుపేద, వితంతువులు, వృద్ధులకు వెంటనే పెన్షన్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలోని ఇరిగేషన్ సచివాలయంలో సోమవారం నుంచి ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఈ ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ శనివారం తెలిపారు. ఆధార్ కేంద్రంలో తప్పుల సవరణలు, నమోదు, మొబైల్ లింక్ తదితర ఆధార్ కు సంబంధించిన అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పుర ప్రజలు ఈ ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE : NELLORE

I.P.NO. 41 / 2025

Gopathi Chakradhar - Petitioner

Versus

1. Prahlada Reddy
2. Raja
3. Siva Kumar Reddy
4. E.Srinivasulu
5. P.Subbaiah
6. Mani
7. Mallikarjuna Rao
8. Bhaskar
9. Giri Raja
10. Ramanaidu
11. Nageswara Rao
12. The Manager,/Foreman, Kowshitha Chits, Besides Sangam Theatre, Gudur, Tirupati Dt.
13. The Manager/ Foreman, Margadarshi Chits Pvt. Ltd., Vedayapalem Branch, Nellore.
14. The Manager, Kinnera Capital, D.No.15/496, 3rd Floor, A.P.G.B.Bank, near Phule Statue, Venkatarama puram, Nellore.
15. The Manager, Bajaj Finanace, D.No.26/16/370, M.C. Arcade, Mini Bipass Road, Kondayapalem, Nellore.
16. The Manager, Piramal Capital, Housing Finance, D.No. 16/3/210, 2nd Floor, GSR Complex, Ramalingapuram, Nellore.
17. The Manager, Mintifi Financial Institution, 3B 2nd Floor, Times Squre, Gamdevi, Marol, Andheri East, Mumbai, Maharashtra-400077. - Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున పిటిషనరు తనని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో **ఐ.పి.నెం.41/2025** ను దాఖలు చేసియున్నందున, సదరు పిటిషన్‌పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే07-08-2025ది** న **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

కె.శాంతి కుమార్, B.A., B.L.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.